# వాస్తవం

ఉన్నది ఉన్నట్లుగా

డిజిటల్ పత్రిక

సోమవారం
15.12.2025

డెయిలీ.కామ్

ఎడిటర్: ఎం.కృష్ణారెడ్డి(కె.ఆర్)





## రెండు తెలుగు రాష్ట్రాల్లో అశేష పాఠకాదరణ పొందిన వాస్తవం డిజిటల్ పత్రిక ఆర్ఎన్ఐ అనుమతులున్న జనోదయ ప్రింట్ పత్రికలకు




రాజకీయ,
ఆర్థిక,సామాజిక,సాహిత్య
వ్యాసాలతోపాటు
ఇతర వార్తల కవరేజీ
సమాచారాన్ని పంపడానికి

## ఆహ్వానం

**8074124190**
**9618616110**

## మానసాని కృష్ణా రెడ్డి

### వాస్తవం,జనోదయ

### తెలుగు దినపత్రికల ప్రధాన సంపాదకులు



వాస్తవం
ఉన్నది ఉన్నట్లుగా
2025-11-17
https://www.vasthavam.com/

# రేవంత్‌కు వేమూరి డప్పు

- జూబ్లీహిల్స్ గెలుపు క్రెడిట్ మొత్తం సీఎం ఖాతాలో
- బీఆర్ఎస్ ఓటమిలో చంద్రబాబు పాత్ర అంట
- సీఎం రేవంత్ సార్..రాధాకృష్ణ భజనతో భద్రం
- నిజాలు కప్పిపుచ్చుడు..ఆకాశానికెత్తుడే
- 365 రోజులు బాబు భజన..జగన్ ద్వేషం
- ఇదే వేమూరి వారి నిఖార్సయిన జర్నలిజం

గెలుపు క్రెడిట్ నవీన్‌దే

కె.ఆర్ ఉన్నమాట

7

Manasani Krishna Reddy

## గ్రామపంచాయతీ పోలింగ్ కేంద్రాల్లో ఓటింగ్ సరళి ని పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



### బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో సందర్శన

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా ఏర్పాటు చేసిన పలు పోలింగ్ కేంద్రాలను రాజన్న సిరిసిల్ల ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. జిల్లాలోని బోయినపల్లి, నీలోజిపల్లి గ్రామాల్లోని పాఠశాలలను, తంగళ్ళపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పోలింగ్ కేంద్రాలను జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ తో కలిసి సందర్శించి ఓటింగ్ సరళి వివరాలు సేకరించారు అధికారులతో మాట్లాడారు. పోలింగ్ కేంద్రంలో ఆవరణలో పరిశీలించారు. ఓటింగ్ పూర్తి అయిన తర్వాత చేపట్టనున్న ఓట్ల లెక్కింపు తదితర అంశాలపై సూచనలు చేశారు. ఈ పరిశీలనలో వేములవాడ ఆర్ డి ఓ రాధా బాయి, సీపీఓ శ్రీనివాసాచారి, తహసీల్దార్ లు నారాయణ రెడ్డి, జయంత్, ఎంపీడీఓలు జయశీల, లక్ష్మీనారాయణ, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంత వాతావరణంలో గ్రామపంచాయతీ ఎన్నికలు



### ఎన్నికల పూర్తి అయ్యేవరకు పటిష్ట బందోబస్తు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే తెలిపారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని బోయినపల్లి, ఇల్లంతకుంట, తంగళ్ళపల్లి మండలాలలో ఆదివారం నిర్వహించే ఎన్నికల పోలింగ్ కేంద్రాలను సందర్శించి పోలింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహిస్తున్న అధికారులకు, సిబ్బందికి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఓటర్లు స్వేచ్ఛగా తమ ఓటు హక్కును వినియోగించుకునేల భద్రత పరమైన పలు సూచనలు చేశారు. రెండవ విడత గ్రామపంచాయతీ ఎన్నికలు శాంతియుత వాతావరణంలో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెట్రోలింగ్ వాహనాలు, ప్రత్యేక పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ శాంతిభద్రతలను పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. జిల్లా ఎస్పీ వెంట ఎన్నికల బాధ్యత పోలీసు అధికారులు, సిబ్బంది ఉన్నారు.

# దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం అందజేత

### మృతుడి కుటుంబాన్ని అదుకుందామని కోరగానే స్పందించిన దాతలు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్



వాస్తవం: చందుర్తి

చందుర్తి మండలం, కిష్టంపేట గ్రామానికి చెందిన మ్యాడారం మురళి కమ్మరి పనిచేస్తు కుటుంబాన్ని పోషించుకునే క్రమంలో ఆ నిరుపేద కుటుంబానికి పెద్ద ఆపత్తు వచ్చి పడిందని, అతనికి భార్య ఇద్దరు పిల్లలు ఉన్నారని, కుటుంబాన్ని పోషించే పెద్ద దిక్కును కోల్పోవడంతో దహన సంస్కారాలకు కూడా చేతిలో డబ్బులు లేక ఏమి చేయాలో దిక్కు తోచని స్థితిలో ఉన్న నిరుపేద కుటుంబం ఆదివారం దహన సంస్కారాలు జరగ నున్నాయని వారి సన్నిహితులు మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ కి సమాచారం అందించి మీ ట్రస్ట్ ద్వారా సహకారం అందించండని కోరడంతో ట్రస్ట్ ఇతర వాట్సాప్ గ్రూపులలో పోస్ట్ చేయడంతో దాతలు వెంటనే స్పందించి అందించిన సహకారం ఆదివారం కిష్టంపేట గ్రామానికి వెళ్లి బాధితుని భార్య వనజ కు రూ. 30 వేల రూపాయలు అంద జేయడం జరిగిందని మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు డాక్టర్ మధు మహేష్ తెలిపారు. ఇంకా ఎవరైనా దాతలు నిరుపేద కుటుంబానికి ధన రూపేణా గాని, నిత్యావసర వస్తు రూపేణా అందించే వారు ట్రస్ట్ కు అందిస్తే వారి కుటుంబానికి అందించడం జరుగుతుందని డాక్టర్ మధు మహేష్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు డాక్టర్ మధు మహేష్, వొడ్యాల వేణు, మహమ్మద్ అబ్దుల్ రఫీక్, తోట రాజు, కిష్టంపేట సర్పంచ్ మొకినపల్లి దేవరాజు, సత్తిరెడ్డి, కరీం, బోనాల లక్ష్మారెడ్డి, రఘుపతి, శ్రీనివాస్, నారాయణ, సంజీవ్, ముత్తయ్య, రాజారాం, మల్లయ్య, మ్యాదరి లక్ష్మీ రాజం, తదితరులు పాల్గొన్నారు.

# రెండో విడతలో 80.84 శాతం పోలింగ్ నమోదు

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష



వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ

గ్రామీణ ప్రాంతాల్లో పంచాయతీ ఎన్నికల పోలింగ్ ప్రశాంతంగా జరిగిందని, పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత 80.84 శాతం పోలింగ్ నమోదైందని లిజిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. ఆదివారం జరిగిన పంచాయతీ ఎన్నికల రెండో విడత పోలింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధర్మారం మండలంలోని జడ్పీ. హెచ్. ఎస్. దొంగతుర్తి, జడ్పీ. హెచ్. ఎస్. మేడారం, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ధర్మారం, జడ్పీ. హెచ్. ఎస్. ధర్మారం, పాలకుర్తి మండలంలోని జడ్పీ. హెచ్. ఎస్. కుక్కల గూడూరు, జడ్పీ. హెచ్. ఎస్. ఈసాల తక్కలపల్లి, జడ్. పి. హెచ్. ఎస్ పాలకుర్తి, జడ్. పి. హెచ్. ఎస్ బసంత్ నగర్ లోనిపోలింగ్ కేంద్రాలను, అంతర్గాం మండలంలోని ఎం. పీ. డీ. వో. కార్యాలయం వద్ద ఏర్పాటు చేసిన ఎన్నికల ఆన్లైన్ ప్రక్రియ ను కలెక్టర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ మధ్యాహ్నం 1 గంట వరకు పెద్దపల్లి జిల్లాలో రెండవ విడత ఎన్నికలు జరుగుతున్న 4 మండలాల పరిధిలో 80.84 శాతం వరకు పోలింగ్ నమోదైందని ,91 వేల 076 మంది ఓటర్లు తమ ఓటు హక్కు పంచాయతీ ఎన్నికల్లో వినియోగించుకున్నారని కలెక్టర్ తెలిపారు. రిసెప్షన్ కౌంటర్ లో ఎక్కువ కౌంటర్లు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఎంపీడీవో లకు సూచించారు. ఎన్నికల రిపోర్టింగ్ సకాలంలో అందించాలని, వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్ లో నమోదు చేయాలని, ఎన్నికల్లో ప్రతి అంశం పారదర్శకంగా జరగాలని, ఎన్నికల సిబ్బందికి భోజన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ సూచించారు. కౌంటింగ్ ప్రక్రియలో ఎటువంటి ఇబ్బందులు రాకుండా చూడాలని అన్నారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట జడ్పీ సీఈవో నరేందర్, పెద్దపల్లి ఆర్డీఓ బి. గంగయ్య, తాహసిల్దార్లు శ్రీనివాస్, సునీత, ఎంపీడీవోలు ప్రవీణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఖాళీ అవుతున్న చెక్కపల్లి బీఆర్ఎస్ పార్టీ

### కాంగ్రెస్ పార్టీలో పెద్ద ఎత్తున చేరికలు కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్



వాస్తవం : వేములవాడ

వేములవాడ రూరల్ మండలం చెక్కపల్లి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చందనం శ్రీనివాస్, స్థానిక సంస్థల ఎన్నికల్లో వార్డు సభ్యులుగా విజయం సాధించిన నేరెల్ల సరిత -గిరి ప్రసాద్, హరిదాసు, శ్రీనివాస్ సుమారు 50 మంది బిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆదివారం వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ....రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను నచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ ఎన్నికల్లో భార్యాభర్తల ఘనవిజయం

## రెండు వార్డులు గెలుచుకున్న దంపతులు



**వాస్తవం : మనోహరాబాద్**

మెదక్ జిల్లా మనోహరాబాద్ మండలంలోని మేజర్ గ్రామ పంచాయతీ కళ్ళకల్ గ్రామంలో రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కీర్తిశేషులు వీరబోయిన శ్రీశైలం ముదిరాజ్ రెండవ కుమారుడు వీరబోయిన ప్రవీణ్ కుమార్ ముదిరాజ్ 6వ వార్డు,రెండవ కోడలు వీరబోయిన మమత ముదిరాజ్ 7వ వార్డులో పోటీ చేసి ఘన విజయం సాధించారు.6వ వార్డులో ముగ్గురు పోటీ చేయగా ప్రవీణ్ కుమార్ స్టూల్ గుర్తుకు 112 ఓట్లు ప్రత్యర్థి గౌను గుర్తుకు సమానంగా 112 ఓట్లు వచ్చాయి.గ్యాస్ స్టవ్ గుర్తుకు 75 ఓట్లు వచ్చాయి.స్టూల్ గుర్తుకు,గౌను గుర్తుకు సమాన ఓట్లు రావడంతో అధికారులు చిట్టీలు వేగా ప్రవీణ్ కుమార్ పేరు వచ్చింది.అధికారికంగా ప్రవీణ్ కుమార్ స్టూలు గుర్తు గెలిచినట్లు ప్రకటించారు.7వ వార్డులో నలుగురు పోటీ చేయగా వీరబోయిన మమత ప్రత్యర్థులపై 129 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించింది.ఈ సందర్భంగా వీరబోయిన మమతా ప్రవీణ్ ముదిరాజ్ దంపతులు మాట్లాడుతూ కీర్తిశేషులు వీరబోయిన భూమయ్య ముదిరాజ్ కుటుంబ సభ్యుల సహకారంతోనే రెండు వార్డుల్లో విజయం సాధించామని అన్నారు.అలాగే ప్రచార సమయంలో వారి కుటుంబ సభ్యులు 17 మంది అన్నదమ్ములు,స్నేహితులు నరేందర్ రెడ్డి,బషీర్,కళ్యాణ్ కుమార్ ముదిరాజ్,వంశీ,బాలేష్,బిట్టు లు అహర్నిశలు కష్టపడి ఈ విజయానికి కారణం అయ్యారని పేర్కొన్నారు.

# పోలింగ్ కేంద్రాలను సందర్శించిన జిల్లా అదనపు కలెక్టర్

**వాస్తవం : తంగళ్ళపల్లి**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికలు నిర్వహిస్తున్న తంగళ్ళపల్లి మండలంలో పలు పోలింగ్ కేంద్రాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ ఆదివారం సందర్శించారు.తంగళ్ళపల్లి మండలంలోని తంగళ్ళపల్లి, సారంపల్లి, మండేపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో అదనపు కలెక్టర్ గడ్డం నగేష్ పరిశీలించి, అధికారులతో మాట్లాడారు.ఆయా పోలింగ్ కేంద్రాల్లో సీపీఓ శ్రీనివాసాచారి,తహసీల్దార్ జయంత్,ఎంపీడీఓ లక్ష్మీనారాయణ,అధికారులు,తదితరులు పాల్గొన్నారు.



# ప్రజలతో మమేకమై ఓటర్లకు సహాయం

## పోలింగ్ కేంద్రాలలో పోలీసుల మానవీయత ప్రశంసనీయం



**వాస్తవం : పెద్దపల్లి ఆర్ సీ**

రామగుండం పోలీస్ కమిషనరేట్ పెద్దపల్లి జోన్ పరిధిలో రెండో విడుత గ్రామపంచాయతీ ఎన్నికల పోలింగ్ సందర్భంగా పోలీసుల మానవీయత ప్రశంసనీయంగా నిలిచింది.పోలింగ్ కేంద్రాలకు వచ్చిన వృద్ధులు,మహిళలు,ప్రత్యేక అవసరాలున్న ఓటర్లకు పోలీసులు సహాయం అందించారు.పోలింగ్ కేంద్రాల్లో భద్రతతో పాటు ఓటర్లకు అవసరమైన మార్గనిర్దేశం,భరోసా కల్పిస్తూ చేయూతనందించి వారు సురక్షితంగా ఓటు వినియోగించకునేందుకు పూర్తి సహకారం అందించారు. పోలీసులు ప్రజలతో మమేకమయ్యారు. ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా శాంతియుత వాతావరణంలో పోలింగ్ కొనసాగేందుకు పోలీస్ శాఖ కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేసింది. ప్రజలు స్వేచ్ఛగా,నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలనే లక్ష్యంతో పోలీసులు నిరంతరం విధులు నిర్వర్తిస్తూ మానవత్వం ప్రదర్శించారు.

# ఎన్నికల కోడ్ ముగిసే వరకు విజయోత్సవ ర్యాలీలు నిషేధం

## రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే

## నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

గ్రామపంచాయతీ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికలు ముగిసే వరకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులో ఉందని ఎన్నికల ఫలితాలు ప్రకటించిన అనంతరం గెలిచిన అభ్యర్థులు, లేదా వారి అనుచరులు విజయోత్సవ ర్యాలీలు,సభలు, బైక్ ర్యాలీలు,డీజే లు వంటి కార్యక్రమాలు నిర్వహించడం పూర్తిగా నిషేధంలో ఉందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గితే అన్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఆదివారం జిల్లా ఎస్పీ మహేష్ బి మాట్లాడుతూ....ఎన్నికల నియమావళి అమల్లో ఉన్నందున ఆంక్షలను ప్రతి ఒక్కరు తప్పనిసరిగా పాటించాలని , ఎన్నికల నియమాలను అతిక్రమిస్తే చట్టపరమైన తీసుకుంటాని తెలిపారు.ప్రజాస్వామ్య ప్రక్రియ సజావుగా సాగాలంటే నిబంధనలు పాటించడం ప్రతి ఒక్కరికి బాధ్యత వహించాలని సూచించారు. ఎన్నికల నియమావళిని ఉల్లంఘిస్తే చర్యలు తప్పదని హెచ్చరించారు.

# వెబ్ కాస్టింగ్ సెంటర్‌ను పరిశీలించిన జిల్లా ఇంచార్జి కలెక్టర్



**వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)**

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల సందర్భంగా క్రిటికల్ పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాటు చేసిన వెబ్ కాస్టింగ్ ను రాజన్న సిరిసిల్ల  జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సెంటర్ ద్వారా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు.జిల్లాలోని  ఇల్లంతకుంట, బోయినపల్లి, తంగళ్ళపల్లి మండలాల్లో మొత్తం 195 పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్ కొనసాగుతుండగా, ఐడీఓసీలోని సెంటర్ ద్వారా పరిశీలించారు. సెంటర్ లోని సిబ్బందికి సూచనలు చేశారు.ఈ పరిశీలనలో డీపీఓ షరీఫుద్దిన్, ఈడీఎం శ్రీనివాస్ ం, సిబ్బంది, తదితరులు ఉన్నారు.

# గుడిపాటి ఫకీర్ వర్ధంతి



## వెలుగుపల్లి విద్యార్థులకు గుడిపాటి సైదులు చేయూత

**వాస్తవం : తుంగతుర్తి**

కీర్తిశేషులు గుడిపాటి ఫకీర్ ఏడవ వర్ధంతిని పురస్కరించుకుని, వారి జ్ఞాపకార్థంగా వారి కుమారుడు, ఉమ్మడి నల్లగొండ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు సంచాలకులు, తుంగతుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం అధ్యక్షులు  గుడిపాటి సైదులు తమ సొంత గ్రామం వెలుగుపల్లిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు చేయూత అందించారు.పాఠశాలలో 10వ తరగతి చదువుతున్న విద్యార్థినీ విద్యార్థులకు వార్షిక పరీక్షలకు అవసరమైన సుమారు ?3,500 విలువైన పరీక్ష సామాగ్రిని గుడిపాటి సైదులు పంపిణీ చేశారు. ఈ సామగ్రిలో పరీక్ష సహాయకాలు  జ్యామితి పెట్టెలు, పెన్నులు, పెన్సిళ్లు తదితర వస్తువులు ఉన్నాయి.ఈ సందర్భంగా గుడిపాటి సైదులు మాట్లాడుతూ... విద్యార్థులు ఈ సహాయాన్ని ఉపయోగించుకుని వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు చదువులకు, పరీక్షల సన్నద్ధతకు ఈ సహాయం ఎంతో ఉపయోగపడుతుందని పాఠశాల ఉపాధ్యాయులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయుడు గొడుగు అబ్బయ్య, కీర్తిశేషులు గుడిపాటి ఫకీర్ మనవడు ధర్మారపు సాయి తేజ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఎల్లారెడ్డిపేటలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థి తిరుపతి భారీ ర్యాలీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో ఆదివారం బీజేపీ సర్పంచ్ అభ్యర్థి తిరుపతి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు. డప్పుల చప్పుళ్ల మధ్య ఊరేగింపుగా సాగిన ఈ ర్యాలీలో గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. మంచి విద్యావంతుడు, గుణవంతుడైన నాయకుడిని సర్పంచ్‌గా ఎన్నుకోవాలని కోరుతూ ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి రాజన్న సిరిసిల్ల జిల్లా బీజేపీ నాయకులు రెడ వేణిగోపి. ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభ్యర్థి తిరుపతి మాట్లాడుతూ, గ్రామ సమస్యలపై తనకు పూర్తి అవగాహన ఉందని, తనను గెలిపిస్తే ఎల్లారెడ్డిపేట అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరించే సమర్థవంతమైన నాయకులను ఎన్నుకోవాలని ఆయన కోరారు. ఎల్లారెడ్డిపేట బిజెపి నాయకులు సందుపట్ల లక్ష్మారెడ్డి పట్టణ అధ్యక్షులు నంది నరేష్. మండల అధ్యక్షులు బిజెపి పున్నాల తిరుపతి రెడ్డి వివిధ గ్రామ శాఖ అధ్యక్షులు ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించారు ఏం మాదే అంటూ ధీమాతో ముందుకు సాగుతున్నారు.

# డోర్నకల్ మండలంలో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పర్యటన









వాస్తవం : డోర్నకల్

మూడో విడత ఎన్నికల్లో భాగంగా డోర్నకల్ మండలంలోని ములకలపల్లి, మల్లయి కుంట తండా,జోగ్య తండా, బొడ్రాయి తండా, తెల్లాబండ తండా, బూరుగుపాడు, దుబ్బ తండా, కన్నె గుండ్ల, పెరుమాండ్ల సంకీసా, ఫకీర్ తండా, చాప్ల తండా, కాస్నా తండా, తోడేళ్ళగూడెం, వెన్నారం, గ్రామాలలో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రనాయక్ పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వచ్చిన రెండు సంవత్సరాల్లోనే అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టామని, తెలిపారు.గ్రామాలలో నిలబడ్డ కాంగ్రెస్ సర్పంచ్ అభ్యర్థులను భారీ మెజార్టీ గెలిపించాలని ప్రజలను కోరారు ఈ కార్యక్రమంలో బత్తుల శ్రీనివాస్ యాదవ్. కాలా రవీందర్ రెడ్డి.కాలా సుమేర్ జైన్. మాజీ మున్సిపాలిటీ చైర్మన్ వీరన్న. మైనార్టీ అధ్యక్షుడు ఖాదర్ బాబా. ఆంగోత్ వెంకన్న. మాదా శ్రీనివాస్. మోహన్. తారాచందు. హరికృష్ణ. కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎల్లారెడ్డిపేటలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం హోరాహోరీ



వాస్తవం : ఎల్లారెడ్డిపేట

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో సర్పంచ్ ఎన్నికల ప్రచారం హోరాహోరీగా సాగుతోంది. వివిధ రాజకీయ పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు నువ్వా నేనా అన్నట్లుగా ప్రచారాలు నిర్వహిస్తూ ఓటర్లను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. మండల కేంద్రంతో పాటు వివిధ వార్డుల్లోనూ వార్డు సభ్యుల ఎన్నికలు కూడా తీవ్ర పోటీతో కొనసాగుతున్నాయి.ఎవరు గెలుస్తారు? ఎవరు ఓడిపోతారు? అన్న ఉత్కంఠతో ఓటర్లు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఈసారి ఎల్లారెడ్డిపేటలో సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వేషన్ కావడంతో ఎన్నికలపై ప్రజల్లో మరింత ఆసక్తి నెలకొంది.బీఆర్ఎస్ పార్టీ తరపున బలపరిచిన అభ్యర్థి ఎనగందుల నరసింహులు ధీమాతో ప్రచారం కొనసాగిస్తున్నారు. తనను గెలిపిస్తే గ్రామ అభివృద్ధికి కృషి చేస్తానని ప్రజలను కోరుతున్నారు. కేటీఆర్ అండదండలతో ముందుకు సాగుతున్న ఆయనకు జిల్లా అధ్యక్షులు తోట ఆగయ్య, కోపరేట్ బ్యాంక్ చైర్మన్ గుండారం కృష్ణారెడ్డి, చెస్ డైరెక్టర్ వర్ష కృష్ణహరి తదితర నాయకుల సహకారం అందుతోంది.వివిధ కుల సంఘాలు, యువతను కలుసుకుంటూ వారి సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇస్తూ నరసింహులు భారీ ర్యాలీలతో ప్రచారం కొనసాగిస్తున్నారు. మాదిగ సామాజిక వర్గానికి ఈసారి అవకాశం తనకే వస్తుందని, గతంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్‌గా పనిచేసిన అనుభవం తనకు ఉందని చెబుతూ ప్రజల మద్దతు కూడగట్టే ప్రయత్నం చేస్తున్నారు.మొత్తంగా ఎల్లారెడ్డిపేట సర్పంచ్ ఎన్నికలు రాజకీయంగా ఆసక్తికరంగా మారాయి.

# జిల్లాలో రెండో ఫేజ్ పోలింగ్ 84.41శాతం నమోదు

## మొత్తం 1,04,905 ఓట్లలో పోలైన ఓట్లు 88,553 ప్రశాంతంగా ఎన్నికలు



వాస్తవం : రాజన్న సిరిసిల్ల (ప్రతినిధి)

గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల పోలింగ్ 84.41శాతం నమోదు అయింది. బోయినపల్లి, తంగళ్ళపల్లి, ఇల్లంతకుంట మండలాల్లో ఆదివారం పోలింగ్ నిర్వహించారు. మూడు మండలాల్లో కలిపి మొత్తం 1,04,905 ఓట్లు ఉండగా, పోల్ అయ్యాయి. మధ్యాహ్నం ఒంటి గంట వరకు 84.41 శాతం పోలింగ్ నమోదు అయింది.జిల్లాలోని ఇల్లంతకుంట మండలంలో మొత్తం ఓటర్లు 35,932 మంది ఉండగా, 30,584 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 85.12శాతం నమోదు అయింది.బోయినపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 30,505 మంది ఉండగా, 25,858మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 84.77 శాతం నమోదు అయింది. తంగళ్ళపల్లి మండలంలో మొత్తం ఓటర్లు 38,468 మంది ఉండగా, 32,111 మంది ఓటు హక్కు వినియోగించుకున్నారు. 83.47శాతం నమోదు అయింది. వృద్ధులకు, వికలాంగులకు ఓటు హక్కు వినియోగించేలా ప్రత్యేక ఏర్పాటు చేశారు. పోలీసు బందోబస్తు ఎలాంటి అవంచనియా సంఘటనలు జరగకుండా సజావుగా ఎన్నికలు నిర్వహించారు.స్థానిక సంస్థల సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికలు శాంతియుత వాతావరణం లో నిర్వహించడం జరిగిందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ప్రకటించారు.

# లార్డ్ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ వారి ఆధ్వర్యంలో నూతన వస్త్రములు పంపిణీ



వాస్తవం : దుమ్ముగూడెం

దుమ్ముగూడెం మండలంలోని బొజ్జిగుప్ప గ్రామంలో లార్డ్ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ గవర్నమెంట్ రిజిస్టర్డ్ సంస్థ వారి ఆధ్వర్యంలో ఆదివారం సెయింట్ అబ్రహాము దేవాలయము నందు క్రిస్మస్ సందర్భంగా 50 మంది స్త్రీ లకు చీరలు జాకెట్లు, 20 మంది పురుషులకు ప్యాంట్ షర్ట్స్, 20 మంది వృద్ధులకు లుంగీ టవల్స్ , 10 మంది స్కూలుకు వెళుతున్న బాలికలకు పంజాబీ డ్రెస్సులు ఉచితంగా , లార్డ్ జీసస్ గాస్పల్ మినిస్ట్రీస్ ఫౌండర్ డైరెక్టర్ జడ మాధవి లత మరియు జనరల్ సెక్రెటరీ స్థానిక చర్చి పాస్టర్ జేవిజే ముఖర్జీ సంయుక్త ఆధ్వర్యంలో నూతన వస్త్రములు పంపిణీ కార్యక్రమము జరిపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...ఏసుక్రీస్తు ఈ లోకమునకు ఒక బహుమతిగా పంపించబడి ప్రేమను ప్రకటించారు. కాబట్టి వారు చూపిన ప్రేమను ఈ మినిస్ట్రీస్ వారు 2001 సంవత్సరం నుండి ప్రతి సంవత్సరము పేదవారికి జాతి మతము కులము భేదము లేకుండా అందరికీ ఉచితముగా బట్టలు పంపిణీ కార్యక్రమములు నిర్వహిస్తూ ఉన్నారు అడవిలో నివసిస్తున్న ఆదివాసి గిరిజన ప్రజలకు వారికి ఉలన్ రగ్గులు పంపిణీ చేశారు.మినిస్ట్రీస్ ఫౌండర్ డైరెక్టర్ జడ మాధవి లత మాట్లాడుతూ మేలు చేయుట నీకు చేతనైనప్పుడు దానిని పొందదగిన వానికి సహాయము చెయ్యక వెనకకు మళ్ళవద్దు అని బైబిలు వాక్యమును గుర్తు చేశారు, నీ వలె నీ పొరుగు వారిని ప్రేమించు, వస్త్రములు లేనివారికి వస్త్రములు, ఆహారము లేనివారికి ఆహారమును ఇచ్చి క్రీస్తు ప్రేమను ప్రకటించాలని తెలియపరచారు.స్థానిక పాస్టర్ జే వి జి ముఖర్జీ మాట్లాడుతూ బీదలను కనికరించువాడు దేవునికి అప్పు ఇచ్చిన వానితో సమానము అని సెలవిచ్చారు.ఈ కార్యక్రమములో స్థానిక సంఘ పెద్దలు కొర్సా అబ్రహాము, కొర్సా జాన్సన్ ,కారం రామకృష్ణ ,కొమరం ప్రసాదు ,కారం ముద్ద రాజు తదితరులు పాల్గొన్నారు.

# దుర్గం నగేష్‌కు ఘన స్వాగతం...!



### బాధ్యత మరింత పెరిగిందన్న నగేష్....!

వాస్తవం : గోదావరిఖని ప్రతినిధి
అమెరికా గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ నుంచి 'డాక్టర్ ఆఫ్ సోషల్ సర్వీసెస్' గౌరవ డాక్టరేట్‌ను అందుకున్న సమతా సైనిక దళ్ రాష్ట్ర నాయకులు, సమతా ఫౌండేషన్ చైర్మన్ డా. దుర్గం నగేష్ కు రామగుండం రైల్వే స్టేషన్‌లో ఆదివారం సమతా ఫౌండేషన్ సభ్యులు ఘన స్వాగతం పలికారు.?ఈ సందర్భంగా డా. నగేష్ మాట్లాడుతూ ... తమ సామాజిక సేవను గుర్తించిన యూనివర్సిటీ వ్యవస్థాపకులు డాక్టర్ మాన్యువెల్, డాక్టర్ మహమ్మద్ అరీఫ్ ఉద్దీన్‌లకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ గౌరవం తల్లిదండ్రులు, భార్య ప్రమీల, సమతా ఫౌండేషన్ సభ్యుల ప్రోత్సాహం వల్లే సాధ్యమైందని పేర్కొన్నారు. ఈ గౌరవంతో తమపై బాధ్యత మరింత పెరిగిందని, సమాజ సేవను మరింత విస్తృతంగా కొనసాగిస్తానని ప్రకటించారు. పేద వర్గాలకు విద్యా, వైద్యం, హక్కుల సాధన కోసం ఎల్లప్పుడూ ముందుంటానని స్పష్టం చేశారు.?ఈ స్వాగత కార్యక్రమంలో దుర్గం ప్రమీల నగేష్, చీమల ఆనంద్, దూట రాజు, జిమ్మిడి శాంతికుమార్, గన్న మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ ఆలయంలో పారిశుద్ధ్య పనులు ముమ్మరం



వాస్తవం : వేములవాడ
వేములవాడ ఆలయ పరిసరాల్లో రెండవ రోజుగా ఆదివారం పారిశుద్ధ్య పనులు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఆలయ ప్రాంగణంలో ఉన్న విఐపి రోడ్డు, చెరువు ప్రాంతాల్లో పేరుకుపోయిన చెత్తాచెదారాన్ని తొలగించే పనులను ఆలయ సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది సమన్వయంతో చేపట్టారు.రాబోయే రోజుల్లో సమ్మక్క, సారలమ్మ అమ్మవార్ల జాతరకు భారీగా భక్తులు తరలివచ్చే అవకాశముండటంతో వారికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఆలయ అధికారులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి సారించారు. చెరువు పరిసరాలు, రహదారులు, ఆలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుతూ సానిటేషన్ మెరుగుపరిచే చర్యలు చేపడుతున్నారు.అలాగే భక్తుల సౌకర్యార్థం క్యూ లైన్లలో లైటింగ్ కలర్స్‌తో కూడిన విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయడం, రాత్రి వేళల్లో కూడా ఎలాంటి అసౌకర్యం లేకుండా ఏర్పాట్లు చేస్తున్నారు.భక్తులు శుభ్రమైన, సౌకర్యవంతమైన వాతావరణంలో స్వామివారి దర్శనం చేసుకునేలా అన్ని విధాల ఏర్పాట్లు చేస్తున్నామని ఆలయ అధికారులు తెలిపారు.

# ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో జిల్లా ఇంచార్జి కలెక్టర్ పరిశీలన



### ఇల్లంతకుంట, వల్లంపట్ల, సారంపల్లిలో సందర్శన

వాస్తవం : తంగళ్ళపల్లి
గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో రెండో ఫేజ్ ఎన్నికల్లో భాగంగా పలు ఓట్ల లెక్కింపు కేంద్రాల్లో రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదివారం పరిశీలించారు. ఇల్లంతకుంట మండల కేంద్రం, వల్లంపట్ల, తంగళ్ళపల్లి మండలంలోని సారంపల్లి గ్రామాల్లోని పాఠశాలల్లో ఓట్ల లెక్కింపు కొనసాగుతుండగా, జిల్లా ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ సందర్శించారు.అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు.వార్డు సభ్యులు, సర్పంచ్, ఉప సర్పంచ్ ఎన్నిక ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు.ఈ పరిశీలనలో జిల్లా ఏఎస్పీ చంద్రయ్య, సిరిసిల్ల ఆర్ డిఓ వెంకటేశ్వర్లు, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, తహసీల్దార్ జయంత్, ఎంపీడీఓ శశికళ, లక్ష్మీనారాయణ, అధికారులు, సిబ్బంది తదితరులు ఉన్నారు.

# కన్నాపూర్ సర్పంచ్‌గా నూనె రమ శ్రీనివాస్ విజయం



వాస్తవం : శంకరపట్నం
శంకరపట్నం మండలం కన్నాపూర్ గ్రామంలో ఆదివారం జరిగిన రెండో విడత సర్పంచ్ ఎన్నికల్లో బిఆర్ఎస్ అభ్యర్థి నూనె రమ శ్రీనివాస్ విజయం సాధించారు. ఈ ఎన్నికలను గ్రామ ప్రజలు ఎంతో ఆసక్తిగా ఎదురుచూశారు.విజయం అనంతరం నూనె రమ శ్రీనివాస్ మాట్లాడుతూ తనకు ప్రత్యక్షంగా, పరోక్షంగా సహకరించిన గ్రామ ప్రజలందరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


జన్మదినోత్సవాలు, పదవీ విరమణ శుభాకాంక్షల
ప్రకటనల కోసం సంప్రదించండి
8074124190
వాస్తవం




# కాంగ్రెస్ పార్టీలోకి చేరిన అనంతపల్లి సర్పంచ్ చిలుక బాబు



### కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించిన రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

వాస్తవం : చందుర్తి
చందుర్తి మండలం అనంతపల్లి గ్రామానికి నూతనంగా ఎన్నికైన చిలుక బాబు,వార్డు సభ్యులు అయితం లహరి, కంబాల లక్ష్మీ,బిఆర్ఎస్ నాయకులు ఐతం శంకరయ్య ఆదివారం రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ చేరారు.ఈ సందర్భంగా వారికి రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ కండువా కప్పి కాంగ్రెస్ పార్టీలోకి ఆహ్వానించారు.నూతన పాలకవర్గానికి శుభాకాంక్షలు తెలియజేసి వారిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# పచ్చునూరులో ఓటేసిన ఎమ్మెల్యే కవ్వంపల్లి దంపతులు



వాస్తవం : శంకరపట్నం
రెండవ దశ పంచాయతీ ఎన్నికల్లో మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఓటు హక్కును వినియోగించుకున్నారు.ఎమ్మెల్యే స్వగ్రామం మానకొండూరు మండలంలోని పచ్చునూరులో సతీసమేతంగా ఓటు వేశారు.తన సతీమణి డాక్టర్ కవ్వంపల్లి అనురాధతో ఓటు వేసేందుకు ఉదయమే పచ్చునూరు చేరుకున్నారు. గ్రామంలోని హైస్కూల్లో ఏర్పాటు చేసిన పోలింగ్ కేంద్రాల్లో గల 9వ బూత్ లో ఎమ్మెల్యే దంపతులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు.

# నేరడిగుంట సర్పంచ్ టిఆర్ఎస్ కైవసం

### కాంగ్రెస్ కంచుకోటకు బీటలు



వాస్తవం : అందోల్
అందోల్ మండలంలో అందరూ ఎంతో ఆసక్తితో ఎదురు చూస్తున్న నేరేడు గుంట గ్రామ సర్పంచ్ ఎట్టకేలకు టి ఆర్ ఎస్ అభ్యర్థి ఒగ్గు సాయి కిరణ్ భారీ మెజారిటీతో గెలుపొందారు. హెూరా హెూరిగా జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థు లు రాజిరెడ్డి, రాజు పటేళ్లపై ఒగ్గు సాయికిరణ్ 585 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. దీంతో నెల రోజు లుగా జరుగుతున్న ఉత్కంఠకు తెరపడింది. 40 సంవత్సరాల కాంగ్రెస్ పాలనకు చమరగీతం పాడారుఓటర్లు. మొదటి నుండి కోరుకున్న ఓటర్లు కొత్తదనాన్ని గెలిపించుకున్నారు.

## కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థిపై బిఆర్ఎస్ సర్పంచ్ అభ్యర్థి బూర సరిత రమేష్ గౌడ్ గెలుపు



**వాస్తవం : మాడుగులపల్లి ప్రతినిధి**

నాగార్జునసాగర్ నియోజకవర్గం మాడుగుల పల్లి మండల పరిధిలోని సర్పంచ్ స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో హెూరాహెూరిగా జరిగిన అనంతరం కేశవపురం గ్రామపంచాయతీలో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బండ విజయలక్ష్మి బిక్షం రెడ్డి పై బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి బూర సరిత రమేష్ గౌడ్ 11 ఓట్లతో గెలుపొందారు. అనంతరం బూర సరిత రమేష్ గౌడ్ మాట్లాడుతూ నామీద నమ్మకంతో నన్ను బిఆర్ఎస్ పార్టీ నుండి గెలిపించినందుకు మీ అందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ మన గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి తన వంతుకృషి చేస్తానని నన్ను గెలిపించిన ఓటర్లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నానని అన్నారు.

## ఓటు వేసేందుకు వచ్చిన వృద్ధురాలిని ఆప్యాయంగా పలకరించిన జిల్లా ఎస్పీ



**వాస్తవం : ఇల్లంతకుంట**

ఇల్లంతకుంట మండలంలో పోలింగ్ కేంద్రం పరిశీలనలో బాగంగా 100 సంవత్సరాలు నిండి ఓటు హక్కును వినియోగించుకువడానికి వచ్చిన లక్ష్మీ అనే వృద్ధురాలిని ఆదివారం రాజన్న సిరిసిల్ల జిల్లా జిల్లా ఎస్పీ మహేష్ బి గితే ఆప్యాయంగా పలకరించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. జిల్లా ప్రజలు శాంతియుతవారణంలో ఓటు హక్కును వినియగుంచుకోవలని ఎస్పీ సూచించారు.






# గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు ఎల్లారెడ్డిగూడెంలో ఘనంగా జరిగాయి

**వాస్తవం : జూబ్లీహిల్స్**

ముస్లింలు అతి పవిత్రంగా జరిపే గ్యార్వి షరీఫ్ ఉత్సవాలు అంటే సూఫీ ఆధ్యాత్మిక గురువు షేక్ అబ్దుల్ ఖాదర్ జిలాని ( అబ్దుల్ గౌస్ ఆల్ ఆజం ) జ్ఞాపకార్థం నిర్వహించే పవిత్రమైన వేడుక. ఇది రభి ఉల్ దాని నెల 11వ రోజున ప్రారంభమై ఆ నెల చివరి రోజు వరకు జరుగుతుంది. అటువంటి గ్యార్వి షరీఫ్ ఉత్సవాలను తెలంగాణ రాష్ట్రం హైదరాబాద్ జిల్లా జూబ్లీహిల్స్ నియోజకవర్గం ఎల్లారెడ్డి గూడెం కప్తాన్ గడ్డ లో ఘనంగా నిర్వహించారు ముస్లిం మైనార్టీ నాయకులు తో పాటు శ్రీనగర్ కాలనీ ఎంఐఎం అధ్యక్షుడు జాఫర్ ఖాన్.. ఈ కార్యక్రమంలో ముస్లిం యువకులు ఉత్సాహంగా పాల్గొన్నారు ఈ కార్యక్రమానికి కార్యక్రమ నిర్వాహకుల ఆహ్వాన మేరకు కార్యక్రమ ముఖ్యఅతిథిలుగా ఎంఐఎం పార్టీ హైదరాబాద్ ఎమ్మెల్సీ మిర్జా రెహమత్ బేగ్, మల్లేపల్లి ఎంఐఎం కార్పొరేటర్ జాఫర్ ఖాన్



పాల్గొన్నారు. జూలూరు ను ఘనంగా నిర్వహించారు కమిటీ సభ్యులు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, రషీద్ బిలాల్, ఇజాజ్, సద్దాం, రెహమత్, ఉమాన్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. యువకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు తర్వాత జరిగిన అన్నదాన కార్యక్రమంలో భారీ సంఖ్యలో మైనార్టీ యువకులు, మహిళలు పాల్గొన్నారు.


